


దేవరాజు మహారాజు
ఓటు x ప్రాణం
ఓట్లు
= ?

ఎలక్షను డ్యూటీ చేసి అలసిపోయినవాడిల గా
సూర్యుడు పడమట వాలిపోతున్నా పశువులు వాటివాటి దిక్కుల్లోకి చేరుకున్నాయ్. దిక్కులేని పశువుల్లాగా ఎదురుచున్నారు ఎలక్షన్ ఆఫీసరు, పోలింగ్ అ మిగతా పోలీసు సిబ్బంది, ప్రసాదరావు, నర్సింహా, సాయన్న-వాళ్ళు ముగ్గురు ధ్యాయులు. తాలూకా హెడ్ క్వార్టర పని చేస్తున్నారు. ఎలక్షన్ డ్యూటీచేయ వచ్చినందుకు తమను తాము, ఉద్యోగ ప్రభుత్వాన్ని, ప్రజల్ని తిట్టుకుంటూ కుగ్రామాన్ని వెతుక్కుంటూ వచ్చారు. తోడు ఊళ్ళో ఎవరూ వీళ్ళను పట్టించుకో పుట్టి కారంతోనూ, మజ్జిగతోనూ తినే భాయే యెక్కువ. వీళ్ళు అడిగినా భోజనం పెట్టలేరు. స్వయంగా వండుకో వస్తుంది. అందుకే వాళ్ళకు ఆ వూ కోపం. సమయం అయిపోగానే బా పెట్టెలు, మిగతా సామాగ్రి అంతా చేసుకున్నారు తమను తీసుకుపోవడానికి లారీకోసం యెదురు చూస్తున్నారు. బూత్ ఆ వూళ్ళోని రచ్చబండదగ్గర పంచాయతీ ఆఫీసు అనబడే గుడిసెలో టయింది. రెండు గదులు, ఒక వరండా చిన్న ఆఫీసు అది. అంతకు ముందు ఎప్పు ప్రైమరీ స్కూల్లో ఏర్పాటయ్యేది. యింటిదో అప్పుడో కూలిపోయేట్టుంది. లకు చెట్లకింద పాఠాలు అలవాటైపోయింది. అందుకే అక్కడ యిక్కడ ఏర్పాటు చేసారు. కానిస్టే తమలో తాము శోకులేసుకుంటూ కాల్చుకుంటున్నారు.

ఆ వచ్చే లారీ వూళ్ళు తిరుగుతూ యింకారాలేదు ఆఫీసుముందు జనం సమితి ప్రెసిడెంటు గురించి గొంతులు వాదులాడుకుంటున్నారు. కళ్ళకోడు గుర్తు యాదగిరిరెడ్డి వస్తాడని కొందరు, మీసాల రోశయ్యొస్తాడని కొందరు "ఇద్దరు కాకుండ కప్పుసాసరు గు తేస్తాడో యేమో"-అని మరికొందరు న్నారు. ప్రసాదరావుకు చిరాకు వినురూ ఆఫీసు బయటకు వచ్చారు. మెట్ల మీద ముసలివాడు పడుకుని వున్నాడు మూలుగుతున్నాడు. ప్రసాదరావుకు అసహ్యం వేసింది "ఏమిటయ్యా ఈ బిచ్చగాళ్ళ నెందుకు రానిచ్చారిక్కడి పంపించండి"-అని కేకేశాడు. వాదులాడుకుంటున్న జనం చాలామంది అటు చూసారు. అంతకు ముందుమంచే ఆ ముసలాణ్ణి చూస్తున్నారు. అప్పుడు కొత్తగా చూసిందేం లేదు. ముసలాడు బిచ్చగాడు కాదని అందరికి తెలుసు. కాని ఆ మాట ఎవరూ పైకి అనలేదు. మళ్ళీ వాళ్ళ మాటల్లో వాళ్ళు కొట్లాడుకుంటున్నారు. ప్రసాదరావు ప్యాంట్ జేబుల్లో చేతులు పెట్టుకుని అటూఇటూ చరిస్తూ మళ్ళీ




లోనికెళ్ళాడు. ముసలాడు మెల్లగా తల తిప్పి చూసాడు. 'ఎలక్షను సారు' తనని బిచ్చగాడని అనడం విన్నాడు. వళ్ళు మండింది. మనసు నీళ్ళయ్యింది. తను బిచ్చగాడు కాదని అరవాలనుకున్నాడు. బిచ్చగాడు తనో, ఓటు అడుక్కోవడానికి వచ్చిన యాదగిరిరెడ్డో తేల్చుకోవాలనుకున్నాడు. కాని శక్తి లేదు. వృద్ధాప్యం-వృద్ధాప్యం నివారణలేని పెద్ద జబ్బు.

"ఈ ముసలోడు కల్లం చంద్రిగాని అయ్య ఎంకట్రాములు కాదూ?" అంటూ దగ్గరికొచ్చాడు వూరి వైద్యుడు జేజి సత్తయ్య కొద్దిసేపు ఆగి "గీడు గీడికెందుకో ఒచ్చిండు?" అని ప్రశ్నించి జనంవైపు చూసాడు. అందులో ఇద్దరు ముగ్గురు కదిలి వైద్యునివైపు వచ్చారు.

"ఎందుకొచ్చిడ్రంటె-ఓటెశెబందుకొచ్చిండు"

"ఆ- ఒచ్చిండు ఈడ పడిపోతున్నదని! అల్లు యాదగిరిరెడ్డి తమ్ములు అని బాయి కాడికిబోయి బండ్లె ఏసుకొచ్చిండ్రు గాదు" అన్నాడు ఓ పళువుని కాసే కుర్రాడు.

"ఒశినీయక్క- ఓటుకోసం సచ్చేముసలోన్ని లేపొక్కొచ్చినారు? ఈడు మల్ల ఆని బాయికాడికి ఎట్ల జేరాలె ఏం కత?" విచారించాడు వైద్యుడు సత్తెయ్య.

"అది ఆ ఓట్లేయించుకునోనికి ఉండాలె- శిగ్గు శరం.... అరె, గాడేవోన్ని మూడు మైల్ల మీద అని బాయికాడి కొట్టంల ఆడు రంగ రంగ మని పడి వున్నోన్ని పట్కొచ్చుడేంది, ఓటేయించుకోగంనె ఎక్కడోడక్కడ జారుకునుడేంది. ఆడేమూ పక్షోలె తల్లిడియ్య బొట్టె- ఇప్పుడాని సంగతెవడు జూస్తాలె? దాటి నాక్ ఓడ మల్లయ్యాట. దాటినంక బోడిమల్లయ్యట గదేందో సామెతుండెగద-" ప్రైమరీ స్కూలు టీచరు హరికిషన్ ఆవేశంగా మాట్లాడుతూ వుండగా లారీ చప్పుడయింది. అందులో రోడ్డు వైపు తిరిగాడు దారి కడ్డంగా వున్నాడని ముగ్గురు పోలీసులు ఎంకట్రాములున్ని అమాంతం లేపి పైన వరండాలో పడుకోబెట్టాడు.

ముసలాడికి అందరు అనే మాటలు వినిపిస్తూనే వున్నాయి. ముసలితనం వచ్చినా కళ్ళు చెవులు బాగానేపనిచేస్తున్నాయి. కాని మాట్లాడేందుకు, లేచి తిరిగేందుకు శక్తి లేదు. తిరిగి యింట్లో దింపుతామన్న కట్టడిమీద బండిలో వేసుకొచ్చారు. పోలింగ్ ఆఫీసరు సహాయంతో ఓటు వేయించుకున్నారు. కాని పని అయిపోయాక తిరిగి యింట్లో చేర్చాలన్నది ఎవరికీ గుర్తున్నట్లులేదు. పోగా ఎంకట్రాములుకు మరో భయం-కొడుక్కు తెలిస్తే ఎంత తిడతాడోనని, ఎన్నికలు బహిష్కరించాలని, వూళ్లో ఎవరూ ఓట్లే వేయకూడదని ప్రచారం చేసిన వాళ్ళలో చెంద్రిగాడొకడు. మరీ ముఖ్యంగా యాదగిరిరెడ్డి మనుషులు వచ్చి బలవంతంచేసి తీసుకొచ్చారంటే ఎంత మండిపోతాడో నన్న భయం.

ఇరవై యేళ్ళ క్రితం-యాదగిరిరెడ్డి తండ్రి వీరారెడ్డి వూరికి దొర. అతనిలో పోటీ పడలేక అతని ధాటికి ఆగలేక, అతన్నించి దూరంగా వుంటే మంచిదని వూరు విడిచి అడవిలో పొలం దగ్గర గుడిసె వేసుకున్నాడు ఎంకట్రాములు. ఆ తరువాతపక్కపక్క పొలాలవాళ్ళు కూడా వచ్చి గుడిసెలు వేసుకున్నారు. అట్లా ఆ గ్రామం కింద ఒక గూడెం తయారయ్యింది. ఈ మధ్యకాలంలో చాలా మార్పులొచ్చాయి. వీరారెడ్డి యాక్సిడెంట్ లో చనిపోయాడు. అతని కొడుకు పట్నంలో చదువు పూర్తిచేసుకుని వచ్చి ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున వ్యవసాయం చేస్తున్నాడు. ఇప్పుడు సమితి ప్రెసిడెంట్ పదవికి పోటీ చేస్తున్నాడు. ఎంకట్రాములు కొడుకు చంద్రిగాడు పెద్దవాడయ్యాడు, చెమట చుక్కకు చెమటచుక్క పుట్టుతుందని చంద్రిగాణ్ణిచూస్తే తెలుస్తుంది. వాడికి తల్లి తండ్రి ఎంకట్రాములే - పెళ్ళిచేసుకొమ్మన్నా యింకా చేసుకోలేదు. వాడి ఆలోచనలన్నీ వేరే విధంగా వుంటున్నాయి. వాడికి యాదగిరి రెడ్డి అన్నా అతని కార్యకలాపాలన్నా

అసహ్యం.

"యాదగిరెడ్డి తండ్రోలె గాదురా. వం చోడు. కలుపుగోలు మనిషి. మనందరి యిండ్లల్ల దిర్గుతాండు. తనను దొర అని పిలవొద్దంటడ. పేరుబెట్టి బిల్వుమంటడు. మనిండ్లల్ల గట గంజి పడుంటె అది తాగిపోతనంటడు. యిః లేదు మనిషిల" — అని ఎంకట్రాములు చాసార్లు చెప్పాడు చెంద్రిగానికి. కాని చెంద్రిగాం విన్లేదు.

"ఎన్కటిన్నించి లేంది, ఈ అర్నెల్లనుం వాడివ్వన్ని లేనిపోని పశాలు ఎందుకేస్తు నా డనుకున్నవ్? — ఎలతన్ల మహత్యం." అని వెటకారంగా నవ్వాడు చెంద్రిగాడ "అని ఆయనలెక్క ఈడు బెదిరిస్తనంటె ఎట్ల కుదుర్తది? అయినా బెదిరిస్తె బెదిరేటోడెడి ఎన్కటి కాలమా ఏమన్ననా? కాలం మాపాయె. వొక్కటంటె జనం నాలు గంటరు ఆడు ఒక్కటి తంతె ఆన్ని నల్దురు నాల్గు దిక్కుల్నించి తంతరు. గందుకే ఎన్కటి పోకడల ఇప్పుడు నడ్వయి. ఇప్పటి తీర్గ ఇప్పుడ జనాన్ని మంచి చేసుకోవాలె గదా - ఆనయ్య ఒక్క ఊరినే మింగిండు. ఈడు నక్కజిత్త లోడు - ఆనయ్య జుట్లనుంచి బుట్టిండు - మొత్తం సమితినే మింగాలని జూస్తుండు - గవన్ని నీకెందుకు? నీ అంతల నువ్వు గమ్ము నుండరాదే" — అని కూడా చెప్పాడు.

అప్పుడెప్పుడో కొడుకు చెప్పిన మాటల జ్ఞాపకాని కొచ్చాయి ఎంకట్రాములుకు - ముఖంమ్మీద ఈగలు వాలాయి. నీ ఓటు న కంటే నాకంటే గుయ్ మంటూ ఈగల్లాగ తి గిన మనుషులు జ్ఞాపకాని కొచ్చారు— మెల్లగ చెయ్యి వూపుకున్నాడు. చుట్టూ కళ్ళు తిప్పి చూసాడు. ఎలతను వాళ్ళు అంతకు ముంద వచ్చిన లారీలో వెళ్ళిపోయినట్టుంది. హడావుడి లేదు. జనం కూడా పలచబడ్డారు. ఎవరో కొద్దిమంది మాత్రం చుట్టలు కాల్చుకుంటూ లోకాభిరామాయణం మాట్లాడుకుంటున్నార పిల్లలు చెడుగుడు ఆట మొదలుపెట్టారు. అంగడి నుండి చంద్రిగాడు ఎప్పుడు తిరిగొస్తాడో తెలియదు. వచ్చినా తండ్రిని తీసుకుపోవడానికి స్వంత బండిలేదు. అంతకు ముందు పడిన వర్షానికి ఊరికి, గూడానికి మధ్య యేరు పారుతోంది. అప్పుడే చీకటి పడిపోయింది. దీపాలు వెలిగిస్తు న్నారు. ఎలా? ఎలా?? —ఎంకట్రాములు మనసులో మనసులేదు. తను యింట్లో లేకపోయేసరికి ఏమనుకుంటాడో — అతను యిక్కడికి తీసుకొచ్చినట్లు ఎవరైనా చెబుతారో లేదో. ఎన్నో విధాలుగా ఆలోచిస్తు న్నాడు. ఎంకట్రాములు కళ్ళు ఆశగాచూస్తు న్నాయి. ఏ క్షణంలోనైనా తనకు తెలిసిన వాళ్లు కనిపిస్తారేమోనని—కనిపిస్తే పలకరిస్తారేమో నని.

మబ్బులు మళ్ళీ కమ్ము కొచ్చాయి. ఎంకట్రాములుకు కలిగించిన దీనస్థితికి నిరసనగా ఆకాశం నల్లగా అయ్యింది. ఏ క్షణంలోనో ఆకాశం భోరుమని యేడ్చేట్లుగా వుంది. చలిగాలి మొదలయ్యింది. ఎంకట్రాములు వంటి మీద బట్టల్లేవు. మొలకు చుట్టుకున్న పంచె తప్ప—వణుకు కల్ల మూలుగు ఎక్కువైంది. కడుపులో ఆసరాలేదు. పొద్దున కొడుకు తాగించిన నాలుగు మెతుకుల గంజి. అంతే—రోజూ పగలు....పక్క గుడిసెల్లోవుండే పిల్లలు తాత తాత అంటూ చేరేవారు. మంచి నీళ్లు అడిగితే యిచ్చేవారు. అవతలకి ఇవతలకి వెళతానంటే తీసుకెళ్లేవారు. మరీ ముఖ్యంగా 'రాజ్యాలచిమి' వచ్చేది. పెద్ద, పెద్దపెద్ద కళ్లు తిప్పుకుంటూ, పొడవైన జడలు వూపుకుంటూ వచ్చేది. గాజు గ్లాసులో కల్లు తెచ్చి తాగించేది. ప్రాణం కొంచెం హుషారుగా అయ్యేది. "బిడ్డల్లాలా—మీ రునం ఎట్ల దీర్చుకుంటానో ఏమోనే—పతిదానికి మీరే అరుసు కంటాను. మీ అందరికి మంచిమొగల్లు, పెండ్లాలు దొరుకాలె"—అని దీవించేవాడు. లేచి కూర్చుని కొంచెం తిన గలిగే రోజున రాజ్యలచిమితో పరాచిలాడే వాడు. "ఏయ్ పిల్లా నన్ను పెండ్లి చేసోకోరాదే"— అనేవాడు. పిల్లలంతా ఎగతాళిగా నవ్వేవారు. దాంతో ఎంకటాములు కళ్లు మెరిసి పొయ్యేవి. అంతలోనే యవనంలో చనిపోయిన తన భార్య జ్ఞాపకానికొచ్చి కళ్లు చెమ్మగిల్లేవి. ఇప్పటిదాకా బతికి పెద్దవాడైన చంద్రిగాణ్ణి చూసుకుంటే ఆ తల్లి ఎంత గర్వపడేదో ననుకునే వాడు — ఒక్కొక్కసారి చంద్రిగాడి కోసం వచ్చిన వాళ్లు వ్యవసాయం గురించి మాట్లాడిపొయ్యేవాళ్లు — ఎంకట్రాములు పాత అనుభవాలు చెప్పేవాడు.

ఈ రోజు పగలంతా తన యింటికి దూరంగా పంచాయితీ ఆఫీసు ముందు పడివున్నాడు. తనకేం అడిగే వాళ్ళు లేరు. తనకు తాసై లేచి అడిగే శక్తి అంతకన్నా లేదు. ఈ అశక్తి అంతకన్నా లేదు. ఈ అశక్తిత ఇప్పటిదికాదు. వీరరెడ్డితో భూమి పంచాయితి వచ్చినప్పటిది. అంతకు ముందు ఎంకట్రాములు ఊళ్ళో పులిలాగ తిరిగేవాడు. భూమి తగాదాలలో తప్పుడు సాక్ష్యాలలో యిరుక్కుని, వీరారెడ్డి ప్రతాపానికి బలై, జరిమానాలు కట్టి, జైల్లో పోలీసుల లాఠీ దెబ్బలు తిని, తిరిగొచ్చాక రహస్యంగా వీరారెడ్డి స్వంత మనుషుల్తో దెబ్బలు తిని.... అనేక రకాలుగా హింసలకు లోనై శారీరకంగా, మానసికంగా అశక్తుడై పోయాడు ఎంకటాములు. దీని కంతటి కారణం ఎంకటాములుకు డబ్బు లేదు అందుకే అతనికి దర్పం లేదు. హోదా లేదు బంధువులు లేరు. బలగం లేదు, మంచి వాడని వూళ్ళో అందరికీ తెలుసు. కాని దాంతో ఎంకటాములుకు లాభం లేదు.

భోరున వర్షం మొదలయింది, వర్షపు జల్లుతో ఆఫీసు వరండా సగం తడిసింది. ఉరుములు, మెరుపులు, వర్షం! ఎంకటాములు వీలయినంత ముడుచుకుని పడుకున్నాడు. ఎంత ముడుచుకున్నా చలి ఆగడం లేదు. బయటంతా చల్లదనం. కడుపులో మాత్రం మంటలు. ఆకలి మండి పోతోంది. ప్రాణం శ్వాసను బరువుగా లాగుతోంది. గొంతులో కత్తిపోట్లలాగా తెరలుగా దగ్గు! కడుపులో పేగుల్లోంచి తన్నుకొస్తున్న దగ్గు!! ఆ వర్షపు హోరులో బస్సు చప్పుడయ్యింది. కొద్దిసేపటి తర్వాత వూళ్లోకి వచ్చే రాత్రి బస్సొచ్చింది. మనుషులు బస్సు దిగుతూనే నిలువునా తడిసిపొయ్యారు. కాసేపు నిలబడ డానికైనా చుట్టుపక్కల ఏమీలేదు. పంచాయితీ ఆఫీసులోకి పరుగెత్తుకొచ్చారు. నిముషంలో వరండా నిండిపోయింది.

"ఎవరో పండుకున్నారు గీడ?"— అన్నారెవరో.

"ఏయ్ లే లే. లేసి కూసో.. జాగ జాల్త లేదు"— అని మరొకడు గద్దించాడు. ఎంకటాములు కదల్లేదు. మెదల్లేదు. ఆ వర్షపు హోరులో అతని మూలుగు ఎవరికీ వినిపించ లేదు. తడి అడుగులు తడిసిన బట్టలవల్ల వరండా నేలంతా పచ్చిగా బురద బురదగా తయారైంది, నేల మీద పాకుతూ వచ్చిన చల్లటి నీళ్ళు ఎంకట్రాములుకు చలి చురకలు వేస్తున్నాయి, "అమ్మో అమ్మో" అని గొణుక్కున్నాడు, ఎవరో ఒకరు వంగి పరిశీలనగా చూసారు. మళ్ళీ నిలబడి "ఎవలో చేతగావి ముసలోడు"— అని అన్నాడు అందరినీ ఉద్దేశించి. "ఆఫీసులు వచ్చే పోయే బిచ్చగాల్లు పండెటందుకే కట్టించి నట్టుంది"— అన్నాడొకడు. ఆ మాటకు కొందరు బొల బొలా నవ్వులు నవ్వారు. ఎంకట్రాములు మనసు సలసల మసిలిపోయింది. "నేను బిచ్చగాణ్ణి కాదు. వాడు యాదగిరెడ్డి బిచ్చపోడు—" అని గొణుక్కున్నాడు. వరండాలోని వాళ్ళంతా నీళ్ళు కారుతూవుంటే తడిసిన కోళ్ళలాగా ముడుచుకు పోతున్నారు. ఎవరికి తోచింది వాళ్ళు మాట్లాడుతున్నారు.

"నీ యవ్వ- రెండేండ్ల నించి కాలంలేదు. ఈసారన్న ఆనలు బగ్గపడాలె"

"ఆ- మారె ఏం బడ్తయో ఏమో"

"వూల్లె యాదగిరిరెడ్డి వున్నడో"

"అయిన ఇయ్యాల్ల ఊర్ల వుంటాడు? ఓట్లు లెక్కబెట్టాలాన్నా, సమితి పెశిడెంటు గావాలాన్నా, మల్ల ఊల్లెకు రావాలాన్న. అంత దాకా అక్కడక్కన్నే ఉంటడు. ఆల్ల దావతులు, జల్సాలు ఎన్నుండవ్? ఈ వూల్లెముంట దని ఉంటడియ్యాల్ల."


"ఇంతకు గెలుస్తడంటవా"

"అదె ఎందుకో గెల్వడు? యింటికి పది పదిహేను రూపాయల్ పంచిండు. ఎవనికి సూపే ఆశ ఆనికి సూపిచ్చిండు. ఇంకేం గావాలె?"

"ఏమో— అంటరు గని నిజమెంతో అబద్ధ మెంతో ఎవడు సూశిండు"

"అబద్దమా? నీ....యవ్వ.... నీకే వెర్క వూకో. పై సల్దీనుకుని ఓటేశివోన్ని నేఁ ఫ్తుంటె

అబద్ధమంటావ్...."
"ఒర్నియవ్వ-అండ్ల మవ్వుకూడఉన్నా?"
ఫెడేల్ ఫెడేల్మని, రకెక్క కెక్కం ని
నవ్వులు.
"ఈడేమో ఆనల బగ్గ తడిశిన తడిశినం
ఏశు స్తశేందిరా? తడ స్తేఏతదోయ్? మొ
త్తుతావ్?"
"శివ్యనిబడ్డ పంచాయితేమైంది? తెగింద"
"జెర పుల్లల్ డబ్బియ్యి"....యిట్లా కొ
సేపు సంభాషణలు కొనసాగిన తర్వాత వ
హోరు తగ్గింది. సన్నని ముసురు మి
చూడబోతే ఆ గాత్రంతా అలాగే పు
పోయేట్లుంది ఒకవ్వుప తల విదిలించు
తిరుగుతూ వుంటే ఎంకట్రాములు అణగదొక
బడ్డాడు. ఆ పాయంత్ర దాకా గాకి లే
మట్టి యివ్వుకు వీటితో అణగబెట్టబడి వు
ఎంకట్రాములు ప్రాణం లాగా నేలమీద నీ
యింపోతున్నాయి. ఎంకట్రాములు జీవిత
త నీరు గారి పోయినట్టే తూముల్లో వర్ష
నీరు పొళపొళమని కారిపోతున్నాయి. ఎ
ట్రాములు బతుకులాగ భూమంతా తడిసి ప
ముద్దయింది. బరద బ్రతుకుమీద తెలి
వాళ్ళనీ తెలియనివాళ్ళని ఎదరివోఅనుగు
ఉన్నట్టుండి ఆఫీసు ముందు నుండి కత్తు
గొడ్డళ్ళతో మనుషులు పరుగెత్తారు. ఉరుమ
మిన్నట్లు అరుస్తున్నారు. సైకిల్ చైన్ల
ఒకరొన్నొకరు వెంబడిస్తున్నారు. ఎవరికి నో
సరిగా తిరగడంలేదు. అందరిలో సాగా
హిస్తోది పాగా ఆయుధాలు లేపుతో
పోయింపన పాగామరి - ప్రాణాలు కూ
తీస్తా నంటుంది. ఊళ్ళోని ప్రతి సందు గుం
కొంత మంది జనం వచ్చి చేరారు కొం
భయపడి అక్కడ్డించి పారిపొయ్యారు.
ఎవరిమాట ఎవరూ వినిపించుకోవడంలే
యాదగిరెడ్డి మనుషులు, రోషయ్య వ
ములు యుద్ధానికి దిగారు. ప్రాణాలు తీస
వడానికి తయారైవారు. నాలికలు పీకేస్తా
శవాలు చేసుకుంటున్నారు జబ్బలు చ
కుంటున్నారు. మాటలో క్రోధం బుసలుకొ
తోది బూతు విస్ఫులంగా ప్రవహిస్తో
ఇరువక్షాల వాని చల్లబరిచేందుకు చా
మందే వున్నారు, కాని వారి ప్రయాలు వా
అయినా ప్రయత్నిస్తున్నారు. కొందరి వాళ
చేతులు విరిగినయి. కొందరి తలలు ప లిన
అప్పుడు కొంత విషాదించింది, అప్పుడు వా
మనుషులమని జ్ఞానమొచ్చింది. అప్పుడు
స సా ాలు జ్ఞాపకమొచ్చాయి. అప్
తాము తోబుట్టొమ్మలని అంతే చేతులు వె
వున్నాయనే నిజం తెలిసింది, తమ మీద త
అసహ్యం వేసింది. తమ మీద తమకే కసి
గింది. ఎవరికి వారు ఎక్కడివారక్కడ మా
మయ్యారు. అరుపులు తగ్గినాయి, ఆవేశ
తగ్గినాయి. గాయపడ్డ వాళ్ళను వాళ్ళ వ
మనుషులు తీసుకుపొయ్యారు. వర్షం
వాత వర్షం-రెండో వర్షం కూడా తగ్గి




య్యింది. అప్పుడప్పుడు పశువుల అరుపులు, కుక్కల అరుపులు వినిపిస్తున్నాయి. ఎవరింటి నుంచో రేడియో సంగీతం వినిపిస్తోంది. వుద్రేకాలెంత సేపూ? — అన్నట్లు ఒట్ల కొమ్మలు నింపాదిగా పూగుతున్నాయి. మరిషి ప్రవృత్తికి గుండెలు బాదుకుండున్నట్లు చెట్లమీద పక్షులు రెక్కలు పటపట కొట్టుకుంటున్నాయి.

పక్కల నుండి కొట్టే జల్లు కాకుండా కప్పు పై నుంచి కూడా నీళ్ళు కరుస్తున్నాయి. ఎంకట్రాములు తన మీద ఆశ వదులుకున్నాడు. అంత రాత్రయినా కొడుకు చెంద్రిగాడు రాలేదు. వర్షం వల్ల యేరు ఎక్కువై వుంటుంది దాటి రావడం కష్టం. ఎంకట్రాములుకు యిప్పుడు వర్షపు నీళ్ళు, చలి బాధ కలిగించడంలేదు. అయిపోయింది. వళ్ళంతా చల్లబడుతోంది. ఒక్కసారి చంద్రిగాణ్ణి, రాజ్యలచ్చిమని పిల్లలందరినీ చూస్తే బావుండునని పించింది. స్కూలు టీచరు హరికిషన్ ముసలివాడికి ఏదైనా తిండి పెడదామనుకున్నాడు. కాని వర్షం ఆటంకమైంది. ఆ తరువాత ఆఫీసు ముందు రచ్చబండ మీద యిరుపక్షాల వాళ్ళు తన్నుకుంటున్నారని తెలిసి అటువైపు వచ్చే ప్రయత్నం మానుకున్నాడు, అవసరం వుండి తీసుకొచ్చిన వాళ్ళు ముసలివాడి గురించి పట్టించుకోవడం లేదు. మధ్యాలో తమ కేమిటి? అని మిగిలిన వాళ్ళు వూరుకున్నారు. ముసురు ఒక్కొక్కసారి తగ్గుతోంది — మళ్ళీ ఎక్కువవుతోంది. అటా ఎంతసేపయిందో ఎంకట్రాములుకు తెలీదు. సన్నగా మూలుగుతున్నాడు.

చంద్రిగాడికి విషయం తెలిసి భగ్గున మండిపొయ్యాడు. కాని కొంత సేపే ఆలోచించాక చల్లబడ్డాడు. "నల్గురు నాల్గు దిక్కులించి బలవంతం చేసి బండ్లె దీస్కపోతే ముసలోడు మాత్రం ఏం జేస్తాడు?"— అనుకున్నాడు. అట్లా తీసుకుపోయిన వాళ్ళు కనిపిస్తే పెడలు విరిచేసేంత కోపంలో వున్నాడు. ఆ కోపంతోనే మెరుపులో మెరుపయ్యాడు. వర్షంలో వినుకయ్యాడు. తండ్రి కోసం ఆఫీసు చేరుకునే సరికి తెలతెల వారుతోంది. వర్షం పూర్తిగా తగ్గింది. చంద్రిగాడు ఒక్కడు లేడు - వెంట జతగాడు ప్రాణానికి ప్రాణం అడ్డుపెట్టే అయిలేసున్నాడు. ఇద్దరూ చీకట్లో ఎంకట్రాముల్ని వెతికి గుర్తుపట్టారు. 'అయ్యా అయ్యా'—అని గట్టిగా పిలిచాడు భుజం తట్టాడు, ఎంకట్రాములు మాట్లాడేటట్టు లేదు. మూలుగు హీన మై పోయింది. చలిలో వర్షంలో తండ్రి ఎంత కష్టపడ వుంటాడో వూహించుకున్నాడు చంద్రిగాడు చుట్టూ చూసాడు. ఊరంతా నిశ్శబ్దంలో తడిసి వుంది, చంద్రిగాడికి ఊరు వల్లకాడు లాగా కనిపించింది. కాండ్రించి ఉమ్మేసాడు.

"చంద్రీ మీ అయ్యవని దగ్గరబడ్డాది. యింటిగ్గొంటవోతె ఫాయిద లేదు. సత్తెయ్యతానికి తీస్కపోదాం-మంచిప్పియ్యాలె" — సూచించాడు అయిలేసు. చంద్రిగాడు సిద్ధమైనాడు. తండ్రిని లేపిభుజమ్మీద వేసుకున్నాడు, కట్టెను ఎత్తుకున్నట్టుగా వుంది—వూళ్ళోకి దారి తీసాడు—అయిలేసు. పెద్దపెద్ద అడుగులు పడుతున్నాయి. భేతాళ కథల్లో శ్మసానం నుండి శవాన్ని మోసుకెళుతున్న విక్రమార్కుడిలాగా వున్నాడు చంద్రిగాడు. యిద్దరి ముఖాలు కందగడ్డలయ్యాయి. ఎవరిమీదో కసి-కోపం పెరుగుతున్నాయి

"ఆగు"—అన్నాడు చంద్రిగాడు.

అయిలేసు గిరుక్కున వెనక్కి తిరిగాడు. తండ్రిని దారిలోనే పడుకోబెట్టి అనుమానంగా పరిశీలించాడు చంద్రిగాడు. మూలుగు వినిపించడం లేదు. "య్యా"— ఆకాశం దద్దరిల్లేలా ఆక్రోశించాడు. భయం భయంగా అయిలేసు వంగి చూసాడు. చంద్రిగాడు చూసాడు. లేచి పోయిన ప్రాణాన్ని మసకచీకట్లో చాలాసేపు వృధాగా వెదికారు. చంద్రిగాడి అరుపులకు చుట్టపక్కల వాళ్ళు లేచొస్తున్నారు.

"ఆ లుచ్చాగాల్లు ఓటుగాదురా ఏపిను కున్నది-పానమే. పానమే ఏపిచ్చుకున్నారు"- అయిలేసులో ఆవేశం పెరిగింది. యాదగిరిరెడ్డిలో చచ్చిపోయిన మానవత్వం లాగా వుంది ఎంకట్రాములు శవం.. ఇన్‌వాలిడ్ అయిన ఓటులాగా ముగిసింది ఎంకట్రాములు జీవితం. ఇద్దరి కిద్దరు కోపంతో మండిపోతున్నారు. చలి గాచుకునే వాళ్ళలాగ జనం.... ఒక్కొక్కరూ చుట్టు ముట్టారు.

✻